HICON SERIES

CLASS 1 TERM-1

# తెలుగు భారతి

## LESSON 12






*CLICK HERE TO ACTIVATE*

**LESSON**



# 12. ఉపాయం



ఒక ఊరిలో ఒక చెరువు ఉంది. ఆ చెరువులో ఒక మొసలి ఉండేది. అది రోజూ నీరు తాగడానికి చెరువుకు చేరే జంతువులను చంపి తినేది.



ఒకసారి ఓ నక్క నీరు తాగడానికి ఆ చెరువుకు చేరుకుంది. అది చూచి మొసలి "నక్కబావా! నక్కబావా! ఇటురా!" అని పిలిచింది. నీవు నాకు ఒక సహాయం చేయగలవా?" అని మొసలి అడిగింది. "ఏమిటి ఆ సహాయం?" అని నక్క అడిగింది. "నాకు రెండు రోజుల నుండి ఆహారం దొరకలేదు. నేను చనిపోయిన దానిలాగా కనబడతాను. నీవు పోయి ఒక జంతువును తీసుకొనిరా!" అని మొసలి అంది.

అపుడు నక్క "సరే! అయితే నీవు నామాట వినాలి. నేను ఎప్పుడైనా ఇచటకు నీరు తాగడానికి చేరినా, నన్ను వదలి వేయాలి" అంది. "సరే! అలాగే!" అంది మొసలి.



వెంటనే నక్క పోయి, ఒక జింకను వెంటతీసుకొని నీరు తాగడానికి చెరువుకు చేరింది. నీటిని చూడగానే జింకకు అనుమానం కలిగింది. "అరే! ఇచట ఒక మొసలి ఉండాలి కదా!" అని ఆలోచించింది. నక్కతో పాటు నిదానంగా నీటికి చేరువైంది.



తనను దగా చేస్తుందని అనుమానించిన జింక నక్కను " నీరు తాగు " అని సైగ చేసింది. జింకకు అనుమానం కలుగకుండా ఉండేందుకు నక్క చెరువులో నీరు తాగబోయింది. వెంటనే జింక నక్కను నీటిలోకి తోసింది. పరుగు పరుగున జింక అడవిలోనికి పారిపోయింది.

మొసలి "ఓహో! నక్క ఏదో జంతువును నీటిలోకి తోసేసిందేమో"నని అనుకొని నీటిలోకి పోయి నక్కను చంపి, తన ఆకలిని తీర్చుకుంది.

నీతి :- ఉపాయం ఉంటే ఎంతటి అపాయం నుండి అయినా బయట పడగలము.



## అభ్యాసము

I. ఈ క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. చెరువులో ఒక ______________ ఉండేది.
2. ఓ నక్క ______________ తాగడానికి చెరువుకు చేరుకుంది.
3. జింక ______________ కి 'నీరు తాగు' అని సైగ చేసింది.
4. జింక ______________ లోనికి పారిపోయింది.

II. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. మొసలి వేటిని చంపి తినేది?
2. మొసలి నక్కను ఏమి చేయమని అడిగింది?
3. జింక అడవిలోనికి ఎలా పారిపోయింది?
4. ఈ కథలోని నీతి ఏమిటి?